# అహ్మదాబాద్ సందర్శనలో 'మెప్మా' సిబ్బంది

**వరంగల్‌సిటీ, జూలై 17:** మెప్మా అధికారులు, స్వయం సహాయక బృందాల సభ్యులు బుధవారం అహ్మదాబాద్‌ను సందర్శించారు. స్టడీటూర్‌లో భాగంగా వెళ్లిన సిబ్బంది అక్కడి శానిటరీ న్యాప్‌కిన్స్ తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. న్యాప్‌కిన్స్ తయారీలో మహిళా సంఘం సభ్యురాళ్లు ఎలా పనిచేస్తున్నారు. తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డిజిటల్ చెల్లింపులపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీపీవో విజయలక్ష్మీ, పర్యవేక్షకురాలు ప్రసన్నరాణి, సీవోలు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




**న్యాప్‌కిన్స్ తయారీ కేంద్రంలో మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు**